# డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్‌ల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ హనుమంత్ జండగే

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ ఎంపిక 2024 కోసం అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియను పగడ్బందీగా జరిపి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతు కె.జండగే సూచించారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన డియస్సీ -2024లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరుగుతున్న తీరు ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఉపాధ్యాయ నియామక ప్రక్రియకి సంబందించి అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలన్నారు. మొత్తం 629 మంది అభ్యర్థులకు గాను ఈ రోజు వరకు 473 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని అన్నారు.ఇంకా ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు రాకుండా ఉన్న అభ్యర్థులు రేపు ఒక్క రోజు సమయం ఉన్నందున ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 05, అక్టోబర్ 2024 పేజీలు - 8


# రాష్ట్రప్రగతికి అడ్డుపడే రాజకీయాలు ప్రజలకు నష్టం చేస్తాయి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**





మూసీని ప్రక్షాళన చేస్తమని జైకా నుంచి వెయ్యి కోట్లు రుణం తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. రాజకీయాలు తగదని ఆయన ప్రతిపక్షాలకు సూచించారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో.. హెచ్ఐసీసీ నోవాటెల్ లో జరిగిన "అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024" కు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ విధానాలపై మండి పడ్డారు. స్థిరమైన మౌళిక వసతుల నిర్మాణం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం ప్రగతిశీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని గత పదేండ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్ కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అందుకోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం భవిష్యత్తు సవాళ్ళను ఎదుర్కొనేందుకు, అభివృద్ధికి బలమైన పునాదులు వేయడంతో పాటు రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేసేందుకు అనేక మౌళిక సదుపాయాలను నిర్మిస్తున్నదని ఆయన వివరించారు. హైదరాబాద్ దశా-దిశను మార్చేందుకు మా ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పిన మంత్రి. అందులో భాగంగానే రోడ్లు, ఆర్ఓబీలు, ఆర్.యూ.బీలు, కొత్త లింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలకమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని చెప్పారు. అంతేకాకుండా అర్బన్ ఏరియాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ సవాల్‌తో కూడుకున్నదని చెప్పిన మంత్రి.. అందుకోసం ఎస్‌టిపిఎస్ నిర్మించి మెరుగైన మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఓఆర్ఆర్ పరిధిలో దాదాపు 40% జనాభా నివసస్తుందని.. ఇది 2028 నాటికి 50% దాటే అవకాశం ఉందని.. అందుకు అనుగుణంగా హైదరాబాద్‌లో పట్టణ విస్తరణ, మౌళిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో పరిమితమైన ప్రాంతంలో అపరిమితమైన ఫ్లోర్ స్పెస్ అందించే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని చెప్పిన మంత్రి అందుకు అనుగుణంగా అగ్ని మాపక వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, మౌళిక వసతులు, సౌకర్యాల కల్పనవంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారు, మా మంత్రుల బృందమంతా కలిసి మౌళిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్,ఎఫీషియంట్,ఎఫెక్టివ్ డెలివరీ) వంటి ప్రణాళికలతో 19 ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే, ముసి రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, కొత్త విమానాశ్రయాల నిర్మాణం, శాటిలైట్ టౌన్స్ ఏర్పాటు, మెట్రో విస్తరణ, జిహెచ్ఎంసి పునర్వ్యవస్థీకరణ, సికింద్రాబాద్, ఇతర నగరాల్లో ఎలివేటెడ్ కారిడార్లు, రీజినల్ రింగ్ రోడ్ ఆర్ఆర్ఆర్ హైకోర్ట్ భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, ఉస్మానియా నూతన భవన నిర్మాణం వంటి మిగతా 3లో

# నూరు శాతం వానకాలం ధాన్యం సేకరణ చేయాలి

## కలెక్టర్ సి.నారాయణరెడ్డి




**నల్గొండ జిల్లా బ్యూరో**

ఏలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నూటికి నూరు శాతం వానకాలం ధాన్యం సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. 2024- 25 ఖరీఫ్ ధాన్యం సేకరణ పై శుక్రవారం అయన మండల స్థాయి బృందాలతో కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా పోలీస్ అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, చెక్ పోస్టుల వద్ద తనకిని కట్టుదిట్టం చేయాలన్నారు. జిల్లాలో దాన్యం తీసుకువెళ్లే వాహనాలకు ప్రత్యేకంగా స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఇతర రాష్ట్రాల నుండి ఎట్టి పరిస్థితులలో ధాన్యం జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో అమ్మడానికి వీలులేదని, ఈ విషయంపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని పునరుద్ఘాటించారు. ఈ సంవత్సరం నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయడం, నల్గొండ జిల్లాలో అత్యధిక సామర్థ్యం ఉన్న రైస్ మిల్లులు ఉండడం,ఎక్కువ సంఖ్యలో మిల్లులు ఉండడం, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 20,000 ఎకరాలు అదనంగా వరి పండించడం జరిగిందని, దీనితో పాటు ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించడం వంటి కారణాలవల్ల ఈ సంవత్సరం రాష్ట్రంలోనే నల్గొండ జిల్లాలో అత్యధికంగా వరి పంట మార్కెట్‌కు రానుందని, ఈ అన్ని కారణాల వలన జిల్లాలో ఎక్కువ ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల జిల్లా నుంచి మొదలుకొని మండల స్థాయి బృందాల వరకు పూర్తిగా ధాన్యం కొనుగోలు పైన దృష్టి సారించి అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు చేయకూడదని అన్నారు. ఈ విడత ధాన్యం కొనుగోలులో అన్ని శాఖలను భాగస్వామ్యం చేస్తున్నామని, సమన్వయంతో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఎంపీడీవో అధ్యక్షతన ధాన్యం కొనుగోలును నిర్వహించాలని, సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరువేరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సన్నధాన్యంలో ప్రత్యేకించి ఆయా రకాలను కూడా వేరువేరుగా కొనాలని, మిల్లులకు పంపించేటప్పుడు రవాణా సైతం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ట్రక్ సీట్ పై స్పష్టంగా సన్నధాన్యం, దొడ్డు ధాన్యం అని రాయాలని, సన్నధాన్యం బస్తాలను రెడ్ కలర్ సుత్లి తో కుట్టాలని, దొడ్డు రకం బస్తాలను గ్రీన్ కలర్ సుత్లి తో కుట్టాలని, అంతేకాక సన్నధాన్యం బస్తాలపై" ఎస్" అని రెడ్డింకుతో రాయాలని సూచించారు. మిల్లర్లు సైతం సన్నధాన్యం మిల్లింగ్ వేరుగా, దొడ్డు ధాన్యం మిల్లింగ్ వేరుగా ఉంచాలని, ఈ విషయాలపై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, లేనట్లయితే దొడ్డు ధాన్యం, సన్న ధాన్యం కలిసేందుకు మిగతా 3లో

# డిజిటల్ కార్డు పైలెట్ సర్వే : కలెక్టర్



**నల్గొండ జిల్లా బ్యూరో**

పైలెట్ పద్ధతిన నిర్వహిస్తున్న కుటుంబ డిజిటల్ కార్డు సర్వే సందర్భంగా ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని కవర్ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సర్వే బృందాలను ఆదేశించారు. గురువారం ప్రారంభమైన కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే మిగతా 3లో


సూర్య విలేకరులు కావలెను

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట బ్యూరో, సూర్యాపేట, సూర్యాపేట టౌన్, ఆత్మకూర్ (ఎస్), తిరుమలగిరి, మఠంపల్లి, హుజూర్‌నగర్, కోదాడ టౌన్, కోదాడ అర్బన్, అనంతగిరి, చిలుకూరు, మోతె మండలాల్లో విలేకరులుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

సూర్య


### నేడు జరిగే మూసినది పరివాహక ప్రాంత

# రైతుల సమావేశాన్ని విజయవంతం చేయండి

## మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మూసీ నది ప్రక్షాళన గురించి చర్చిద్దాం... సహకరిద్దాం.. ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొడదాం... రైతులను కాపాడుకుందాం... అనే నినాదంతో నేడు హైదరాబాదులోని నాగోల్‌లోని శుభం గార్డెన్స్‌లో సాయంత్రం 4 గంటలకు జరిగే మూసి నది పరివాహక ప్రాంత రైతుల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఒకప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా అంటేనే అత్యధిక ఫ్లోరైడ్ శాతం గల జిల్లా అని, ఎక్కడ చూసినా ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న ప్రజలే కనపడే వారని, అలాంటి సమస్యను నివారించుకోగలిగిన మనము నేడు మానవ తప్పిదాల వల్ల కాలుష్యం అయిన మూసినదిని శుద్ధి చేసుకోలేమా అని, ఇది మనం తలుచుకుంటే అయ్యే పని కాబట్టి నేడు జరిగే సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి మద్దతు పలకాలని, ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారని, కావున మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నందులాల్ మృతి బాధాకరం

## ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన నేనావత్ నందు లాల్ మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం ఎమ్మెల్యే బాలునాయక్ వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి, బాధిత కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ఆకాంక్షించారు. వారితో పాటు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపీపీలు పార్వతి చందు నాయక్, జానీ యాదవ్ మండల అధ్యక్షుడు బద్య నాయక్ సిరాజ్ ఖాన్ మండల ముఖ్య నాయకులు, పాపా నాయక్ కిన్నెర హరికృష్ణ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరళ మైసమ్మను దర్శించుకున్న గౌడ సంఘం సభ్యులు



ఆత్మకూరు ఎం, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మైసమ్మ గుంటి గౌడ సంఘం సభ్యులు గురువారం పీపుల్ పాడ్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలోని సరళ మైసమ్మని దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాద్ స్వీకరించిన గౌడ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ మైసమ్మ గుంటి అధ్యక్షులు నాతి బాలరాజు గౌడ్ మాజీ అధ్యక్షులు మేలుగూరి నరసయ్య చెరుకు రాములు గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, నాతి విష్ణు గౌడ్, గడ్డం వెంకటయ్య, రాగటి చిన్నస్వామి, పోతగాని రాములు గౌడ్, బూడిద స్వామి బబ్బూరి శ్రీనివాస్, పంజాల పెంటయ్య, రామకృష్ణ వెంకన్న, మాద శంకర్ నాతి చంద్రయ్య, పంజల వెంకటయ్య సత్యనారాయణ ప్రసాద్ రాగటి శ్రీనివాస్ వెంకన్న రమేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఇఇ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన నవీన్

## హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండలం సునావత్ తండాకు చెందిన నవీన్ అనే యువకుడికి ఇటీవల వెలువడిన ఏఇఇ ఫలితాల్లో ఉద్యోగం సాధించడాన్ని హర్షిస్తు గ్రామస్థులు వారు చదువుకున్న పాఠశాల ఆధ్వర్యంలో భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ తన ప్రతిభను జయించడానికి కడు పేదరికాన్ని సైతం ఎదుర్కొని ఈ రోజు ఈ స్థాయిలో ఉద్యోగం సాధించడం నిజంగా మా ప్రాంతానికి చాలా గర్వకారణం అని ప్రతి ఒక్కరు నవీన్‌ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మంచి స్థానంలో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లలిత హతిరాం, మాజీ ఎంపీపీ నందిని రవితేజ, సైదానాయక్, మట్టారెడ్డి, ఎంఇఓ బాలాజీనాయక్, బిక్షం సార్, రమేష్, శ్రీహరి, దాస్య, శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

# మూడోరోజు గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామీణ మంచి నీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు ప్లంబింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారులు మాట్లాడుతూ ప్లంబింగ్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని ప్లంబింగ్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి ఆర్డబ్ల్యూ ఎస్‌డిఈ ప్రశాంత్ కుమార్ ఎంపివో కేదారేశ్వర్ ఏఈ శ్రీలత గ్రామీణ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేత

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, రేషన్ డీలర్ కందుకూరి అమర్‌నాథ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ 2 వేలు ఆర్థిక సహాయం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ బండారి నరసింహులు మరణించడంతో కార్మికుల బాధితుడు కుటుంబానికి మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం 2 వేల రూపాయల ఆర్థిక సహాయం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారి యాదగిరి, కోట జహంగీర్, పాముల రాజు గౌడ్, మడిగే వెంకటస్వామి, బొల్లారం జగదీష్, కోట జాన్సన్, సోమోల బీరయ్య, ఎడపల్లి జహంగీర్, గణేష్, బండారి చంద్రమౌళి, పాల్గొన్నారు.

***మృతుని కుటుంబానికి బియ్యాన్ని అందజేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షురాలు***

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ బండారి నరసింహులు మరణించడంతో వారి కుటుంబానికి తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు బొరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట సురేష్, బండారి యాదగిరి, తలారి అశోక్, గడ్డమీది యాదగిరి, బండారి శీను, మడిగే వెంకటస్వామి, ఆకుల సతీష్ కుమార్, బోయిని కైలాసం, బండారి సాయిరాం పాల్గొన్నారు.

# తండ్రి అస్థికలను కృష్ణా నదిలో కలిపిన మంత్రి ఉత్తమ్





కోదాడ, మేజర్‌న్యూస్ : ఇటీవల మృతి చెందిన ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి అస్థికలను శుక్రవారం మట్టపల్లిలోని పురాతన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం సమీపంలోని పవిత్ర కృష్ణానదిలో కలిపారు. హైదరాబాద్ నుండి కుటుంబ సభ్యులతో వచ్చిన మంత్రి మట్టపల్లి నది ఒడ్డున తండ్రి ఆత్మ శాంతి కోసం ప్రత్యే క పూజలు జరిపి బోటుపై నడి మధ్యలోకి వెళ్లి అస్థికలను కలిపారు. మంత్రి వస్తున్న సందర్భంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

### ప్రమాదవశాత్తు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# రేసు రాములు గౌడ్ మృతి





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు రాములు గౌడ్ శుక్రవారం కారులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు అర్వపల్లి మండలం అడివెముల గ్రామం వద్ద గల మోరీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు రాములు గౌడ్ ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ, అటు రియల్ ఎస్టేట్ వ్యాపారంలోను, గౌడ సంఘంలోనూ అందరికీ సుపరిచితుడు. కాగా కష్టపడి పని చేస్తూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించిన రాములు ఒక్కసారిగా అకాల మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తన తోటి రియల్ ఎస్టేట్ వ్యాపారులు,తన గ్రామ ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు. రాములు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.



# మనస్థాపంతో ఉరి వేసుకున్న వ్యక్తి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మనస్థాపనతో ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న సంఘటన శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు శేనిగ నాగరాజు (38), భార్య సరిత, ఒక్క కుమార్తె ఉన్నారు. అతను ఐదు నెలల క్రీతం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని బాలాజీ క్రషర్ మిల్లులో పనిచేశాడు. తనకు రెండు నెలల జీతం రావాలని యజమానిని అడగగా, తనకు జీతం ఇవ్వకపోగా, నాగరాజు పై డీజిల్ తీశాడని యజమాని తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో తనపై పిటిషన్ ఇచ్చాడు, తిరుమలగిరి ఎస్ఐ సురేష్ శేనిగ నాగరాజును స్టేషన్‌కి పిలిపించి మందలించగా నాగరాజు మనస్థాపానికి గురై శుక్రవారం ఉదయము తెల్లవారు జామున ఆకారం గ్రామ చివరిలో వేప చెట్టుకు ఉరి వేసుకున్నాడు. ఇరుగు పొరుగు వారి సహాయంతో నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం నల్గొండ తీసుకెళ్ళమని చెప్పారన్నారు. తను ఉరి వేసుకునే ముందు వీడియో రికార్డు చేసి బాధితుడు నాగరాజు, నా చావుకు కారణం క్రషర్ మిషన్, యజమాని తిరుమలగిరి ఎస్ఐ సురేష్ బాధ్యులని బాధితుడు బంధుమిత్రులకు పంపారు.

# రాష్ట్రప్రగతికి అడ్డుపడే రాజకీయాలు ప్రజలకు నష్టం చేస్తాయి

*(మొదటిపేజీ తరువాయి)*

ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అంతేకాదు, హైకోర్టు భవనంలో పీపీపీ మోడల్‌లో పార్కింగ్ నిర్మించే అంశంపై ఆలోచన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం మా ప్రభుత్వం ఇప్పటికే బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయించడమే కాకుండా.. ప్రపంచంలో అత్యంత నివాస యోగ్యమైన నగరంగా మార్చడానికి అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో పర్యావరణ సుస్థిరతను మెరుగుపరచడమే లక్ష్యంగా మా ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్‌తో కలిసి నెట్ జీరో ఎమిషన్స్ లక్ష్యంగా కృషిచేయడంతో పాటు. యువతను స్కిల్డ్ మ్యాన్ పవర్‌గా మార్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, మౌలిక సదుపాయాల కల్పన అనేది రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తుందని.. మేం గతంలో అధికారంలో ఉన్నప్పుడు.. ప్రస్తుతం ఎప్పుడూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి అహర్నిశలు శ్రమిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించారని ఆయన చెప్పారు. ప్రజలు, వివిధ సంస్థల భాగస్వామ్యంతో సమిష్టిగా శ్రమించి తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ కాన్సుల్ జనరల్ (ఛీఫ్ పొలిటికల్, ఎకానమిక్ సెక్షన్), హైదరాబాద్ ఫ్రాంక్ పి టల్లూటో, ఫోనిక్స్ గ్రూప్ ఛైర్మన్ సురేష్ చుక్కపల్లి, అలార్డ్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ పూనమ్ కశ్యప్, రాంబాబు బూరుగు, అసోచాం రాష్ట్ర ప్రతినిధి దినేష్‌తో పాటు పాల్గొన్నారు.

# కంకణాల ధశరతమ్మ భౌతిక కాయాన్ని నివాళులర్పించిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి తల్లి కంకణాల ధశరతమ్మ మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో కంకణాల ధశరతమ్మ భౌతిక కాయాన్ని నివాళులర్పించి, కంకణాలు ధశరతమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన ట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి, నాయిని మాధవ రెడ్డి, యాది గౌడ్, మాజీ ఎంపీపీ కొండూరు.భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, ఎరుకలి వెంకటయ్య గౌడ్, మాజి జెడ్పిటిసి హరి నాయక్, కేతావత్ కిషన్, నల్లర మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కొండల్ యాదవ్, ప్రసాద్, రవీందర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. నాంపల్లి మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి దంపతులు, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కంకణాల వెంకటరెడ్డి బంధువులు అంత్యక్రియలో పాల్గొన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు, ముదిరాజ్ సంఘం చింతపల్లి మండల అధ్యక్షుడు పూల యాదయ్య ముదిరాజ్ మృతదేహం మీద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖేతావత్ భీల్యానాయక్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, కురుమేడు మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, గొల్లపెల్లి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# నూరు శాతం వానకాలం ధాన్యం సేకరణ చేయాలి

*(మొదటిపేజీ తరువాయి)*

అవకాశం ఉందని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రెండు తేమ కొలిచే యంత్రాలు, నాలుగు తూకం యంత్రాలు, 40 మంది హమాలీలు, 30 టార్పాలిన్లు, తాగునీరు, రైతులు కూర్చునేందుకు బెంచీలు, కుర్చీలు, అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏరోజు కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజే మిల్లులకు పంపించాలని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఎక్కువ లారీలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు . ధాన్యం కొనుగోలు సందర్భంగా గన్ని బ్యాగులకు ఎలాంటి కొరతలేదని, ప్రతి కొనుగోలు కేంద్రానికి 50 శాతం గన్ని బ్యాగులను ముందే సిద్ధం చేసుకుని ఉంచుకోవాలన్నారు. మండల స్థాయిలోని ఎంఎస్ఓ, ఎంపీ ఓ ,ఏపీ ఓ, సబ్ ఇన్స్పెక్టర్, తహసిల్దార్, మార్కెటింగ్ సెక్రటరీ, ఎంపీడీవోలు అందరూ వారి విధులలో 50 శాతం ధాన్యం కొనుగోలు పైన కేటాయించాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రాకున్నా కచ్చితంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ,వచ్చేవారం నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలన్నారు. జిల్లా నుండి కాకుండా ఆంధ్ర లేదా ఇతర రాష్ట్రాల నుండి రైతులు లేదా వ్యాపారులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వరి ధాన్యం పండించిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, పోలీసు అధికారులు బయటి దాన్యం రాకుండా చెక్పోస్టుల వద్ద భద్రతను కట్టుదితం చేయడంతో పాటు, అంతర్గతంగా సైతం ధాన్యానికి సంబంధించి పూర్తి నిఘ ఉంచాలన్నారు. దాన్యం కొనుగోలులో మండల స్థాయి బృందాల పాత్ర ముఖ్యమని అన్నారు. అలాగే డివిజన్ స్థాయిలో ఆర్డిఓ ,డిఎస్పి, వ్యవసాయ శాఖ ఏడిలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ,ఏవైనా ధాన్యం కొనుగోలుపై ఫిర్యాదులు వస్తే తక్షణమే అక్కడికి వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి వ్యతిరేకత,వ్యతిరేక వార్తలు వంటివి రాకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, అలాగే ఈ విడతన ప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రత్యేకంగా కొంటున్నదని, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ -ఏ రకానికి 2320 రూపాయలు సాధారణ రకానికి 2300 రూపాయలు పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రచారం చేయాలన్నారు. అలాగే ధాన్యం కోత, తూర్పార పట్టడం, శుభ్రం చేయడం పై కూడా సరైన విధంగా రైతులలో అవగాహన కల్పించేందుకు ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ధాన్యాన్ని అమ్మినప్పుడే రైతులు కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ అదే రోజే సెంటర్ ఇన్చార్జికి ఇవ్వాలన్నారు. లేనట్లయితే ధాన్యం అమ్మిన డబ్బులు వారి అకౌంట్లో జమ అయ్యేందుకు సమయం పడుతుందని, అలాకాకుండా ముందే ఇచ్చినట్లయితే తక్షణమే డబ్బులను వారి అకౌంట్లో వేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే ట్రక్ సీట్లు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి వచ్చే దాన్యం ను నియంత్రించేందుకుగాను వాడపల్లి, విజయపురి వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, షిఫ్ట్ పద్ధతిలో పోలీసులను విధులకు నియమించడం జరిగిందని, పోలీసు అధికారులు ధాన్యం సేకరణలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అలాగే ఎక్కడా ఎలాంటి సమస్యలు రాకుండా రైతులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో సైతం స్నేహపూర్వకంగా మెలగాలని పోలీసు అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే లారీలను వెంటనే సీజ్ చేయాలని, ఎక్కడైనా సమస్యలు వచ్చే అవకాశం ఉంటే ముందే గుర్తించి వాటిని నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నల్గొండ ఇన్చార్జ్ ఆర్డిఓ శ్రీదేవి, డిఎస్పీలు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, కొంతమంది ఎంపీడీవోలు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కాగా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కేంద్రం నుండి పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా సహకార శాఖ అధికారి పథ్యా నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ కార్డు పైలెట్ సర్వే

*(మొదటిపేజీ తరువాయి)*

కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అయన నల్గొండ మున్సిపల్ పరిధిలోకి వచ్చే 4 వ వార్డు కేసరాజు పల్లి హ్యాపీ హెూమ్స్, కేశరాజుపల్లిలో తనిఖీ చేశారు. నల్గొండ మున్సిపాలిటీలో నల్గొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ ఆధ్వర్యంలో కుటుంబ డిజిటల్ కార్డు సర్వే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కేశరాజు పల్లి లోని కుటుంబాలు? గృహాలు శుక్రవారం మధ్యాహ్నం వరకు సర్వే చేసిన కుటుంబాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బేస్ డేటా ఆధారంగా సర్వే నిర్వహించాలని, సర్వేలో ఎట్టి పరిస్థితులలో ఏ ఇంటిని వదిలిపెట్టకూడదని, అలాగే ఏ కుటుంబాన్ని వదలరాదని అన్నారు. ఏరోజు డేటాను ఆ రోజే నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫోటోలు తారు మారు కాకుండా చూసుకోవాలన్నారు. అలాగే కుటుంబాల వివరాల సేకరణ సందర్భంగా కొత్త కుటుంబాల నమోదు, ఎవరైనా వివాహమై వెళ్ళిపోయిన వారి తొలగింపు వంటివి ఎంట్రీ చేయాలన్నారు. ఏ రోజు పని ఆరోజే పూర్తికాలని ,ఎట్టి పరిస్థితులలో నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. సర్వే బృందంలో ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

### మూసి సుందరికరణ అడ్డుకుంటే

# ఉమ్మడి నల్లగొండలో బీఆర్ఎస్ భూస్థాపితం

### కాంగ్రెస్ నాయకులు రామసాని నివాస్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న మూసి సుందరీకరణ ప్రాజెక్టును అడ్డుకుంటే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు రామసాని నివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లా డుతూ నిజాం కాలంలో ఏర్పడ్డ మూసి నది అప్పటి భాగ్యనర్ ప్రజల దహార్తిని తీర్చేదని,తదనంతరం ఆయా ప్రభుత్వాల అధికారుల అసమర్థ్యతతో కలుషి తమయంగా మారిందన్నారు.మూసి నదితో ఉప్పల్, ఘట్కేసర్,బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, భువన గిరి, చౌటుప్పల్, మండలాలతో పాటు సూర్యపేట వరకు పలువురు రైతులు ప్రత్యక్షంగా,పరోక్షంగా సుమారు 80వేల ఎకరాల్లో పంటలు పండిస్తున్నారని,మూసి కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.2006లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ చెరువు కట్ట వద్ద 300 కోట్లతో సీనరీ ప్రాంతం ఏర్పాటు చేశారన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నవాళ్లు మూసి రివర్ ఫ్లాంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మూసి సుందరికరణ చేపడుతామని ప్రకటనలకే పరిమితమైందని తెలిపారు.ఇప్పడికైన ప్రజలు గమనించి మూసి ప్రక్షళనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని తిప్పికొట్టి,భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు.మూసి ప్రాజెక్టుపై హైదరాబాద్‌లో నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో చేపట్టిన మూసి నది పరిహారక సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కోరారు.

సూర్య
05-10-2024 శనివారం

నిరుపేద కుటుంబాలకు

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఇటీవల వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆరుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం అందచేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి కొరకై దరఖాస్తు చేయుటకు యూత్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, బీసు శ్రవణ్ గౌడ్ ను సంప్రదించగా వెంటనే స్పందించి ఆసుపత్రి బిల్లులు సేకరించి స్థానిక తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్‌కు అందించగా అట్టి బిల్లుల ద్వారా మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులైన కప్పే అనిత యకయ్యకు రూ.60,000లు, కాసర్ల దీపక్ రెడ్డికి రూ.27500లు, జోగిణి శశికళకు రూ 60000లు, ముప్ప ఉప్పల్ రెడ్డి రూ10500లు, చెలగోల మధుకు రూ18000లు, కప్పే సైదులుకు రూ24000లు మొత్తం 2లక్షల రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుఙ్ఞం కవిత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుఙ్ఞం లక్ష్మీ నర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోల్లెపల్లి వెంకటయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజ్, కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాలకవీడు :** ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయానిధి అండగా ఉంటుందని



పాలకవీడు మండలం మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ అన్నారు.హుజూర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రాఘవపురం గ్రామానికి చెందిన శ్రీరాముల జానకి రాములుకు ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన చెక్కును నేరేడుచర్ల మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మితో కలిసి శుక్రవారం లబ్ధిదారునీకీ 60వేల రూ చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకొని అప్పు అయిందని బాధపడవద్దని అన్నారు. మంత్రి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికీ దరఖాస్తు చేసుకుంటే పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు. ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడిగ సైదులు, పిఏసిఎస్ డైరెక్టర్ కొనతం అప్పిరెడ్డి, పిడమర్తి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల కస్తూర్బా పాఠశాలలో

# స్వీపర్, స్కావేంజర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

చివ్వెంల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో స్వీపర్, స్కావేంజర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ కళారాణి, ఎస్ఓ నాగలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వ్యక్తులు ఏడో తరగతి పాస్ అయ్యి ఉండాలని, వయస్సు 18 నుంచి 45 ఏళ్ల వరకు ఉండాలని చెప్పారు. ఈ నెల 7 న దరఖాస్తులకు చివరి తేదీ అని అన్నారు. దరఖాస్తు ఫారం తో పాటు రెండు పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు ఎస్ఓ నాగలక్ష్మికి అందజేయాలని వెల్లడించారు.

రైతుబంధు డబ్బుల కోసం భారీ స్థాయిలో

# అక్రమ పట్టా చేసుకున్న మాజీ ఎంపిటిసి నల్ల శ్రీరాములు



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : పాల్వాయి గ్రామంలో ఇతరుల భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే పాల్వాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి నల్ల శ్రీరాములు అదే గ్రామానికి చెందిన 30 కుటుంబాలకు చెందిన 22ఎకరాల పట్టా భూములను వారికి తెలియకుండా అక్రమంగా తమ కుటుంబ సభ్యులందరి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇదే విషయమై శుక్రవారం బాధితులు తహసిల్దార్ కిరణ్ కుమార్‌ని కలిసి వినతిపత్రం అందివ్వడం జరిగింది. సర్వేనెంబర్లు 109,110, 119,120, 121, 138,139 ఇవి పట్టా భూములు కాగా, సర్వేనెంబర్142, 154,217,417లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని సైతం అక్రమంగా పట్టా మార్పిడి చేసుకు న్నాడు. రైతుబంధు డబ్బుల కోసం ఇతరులు భూముల్ని అక్రమంగా పట్టా చేసు కున్న నల్లా శ్రీరాముల పై, అతని కుటుంబ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమ పట్టాను తొలగించి కాస్తు కబ్జాలో ఉన్నటువంటి రైతులకు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# మోత్కూరు వాసి విజయలక్ష్మికి డాక్టరేట్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన మద్రి విజయ లక్ష్మి (శేపూరి)కి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేయడం జరిగింది. ఫార్మసీ విభాగం లో ప్రొఫెసర్ ఏ కృష్ణ శైలజ నేతృత్వం లో ఫార్ములేషన్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ గ్యాస్ట్రో రేటెంటివ్ ఫ్లోటింగ్ మైక్రోస్పియర్స్ ఆఫ్ యాంటీ హైపర్టె న్సివ్ డ్రగ్స్ అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు గాను ఆమె డాక్టరేట్ ఉన్న అందుకున్నారు. ప్రస్తుతం సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నా రు. తనకు డాక్టరేట్ లభించిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ ప్రిన్సిపాల్,డీన్ ప్రొఫెసర్ చింత సాయిలు, బి ఓ ఎస్ ప్రొఫెసర్ రమేష్ కుమార్, మాజీ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, శ్రీను నాయక్, ఓయు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మాజీ మెంబర్ పెర్కశ్యామ్, ఓయూ జెఎసి నాయకులు మద్రి అనిల్ కుమార్, రీసెర్చ్ స్కాలర్స్, కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో నూతన రేషన్ కార్డుల సర్వేలను నిస్వార్ధంగా చేపట్టాలి

## స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్

భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు యొక్క సర్వే కార్యక్రమమును శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గంగాధర్ స్థానిక 15వ వార్డ్ అర్బన్ కాలనీలో క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి వివరములను సంబందిత పురపాలక సంఘ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలందరూ తమ నివాసాలలో అందుబాటులో ఉండి మీ యొక్క ఆధార్ కార్డులు వివరములు, కుటుంబ సభ్యులు అందరూ అందుబాటులో ఉంటే మీ యొక్క ఫోటో కూడా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అందుకోసం అధికారులకు పూర్తి సమాచారమును అందజేసి సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 12,45,522.

# ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండగే అన్నారు. శుక్రవారం రోజున యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల పైలెట్ వార్డు అయిన 8వ వార్డు ను కలెక్టర్ పరిశీలించారు. సర్వే తీరును పరిశీలించి అధికారులకు తగిన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేర్లు, జండర్, పుట్టిన తేది, వయస్సు, కుటుంబముతో వున్నా సంబంధం, ఆధార్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు. సర్వే చేయడానికి ప్రత్యేకంగా నియమించిన బృందాలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని బృంద సభ్యులను ఆదేశించారు. మున్సిపాలిటీలో ఎనిమిదవ వార్డులో రెండు టీంలు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పైలెట్ వార్డులో 210 కుటుంబాలు ఉన్నాయని, అందులో 65 కుటుంబాలను సర్వే పూర్తి చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ దేశ్యనాయక్, టీం సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శోభనాద్రిపురంలో బిజెపి సభ్యత్వ నమోదు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని శోభనాద్రిపురంలో శుక్రవారం బిజెపి మండల అధ్య క్షులు పల్లపు దుర్గయ్య బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు మంద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు పూజలు అందుకున్నారు అధ్యక్షులు శిష్ఠి సతీష్ ఆధ్వర్యంలో అర్చకులు నందిబట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి శ్రీకాంత్ శర్మ శాస్త్రి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు మాటూరి శివకుమార్ శివకుమార్. ముఖ్య సలహాదారుడు బచ్చు శ్రీనివాస్, తోట శేఖర్, సోమ శ్రావణ్ కుమార్, శిష్ఠి సాయి, తమ్మల పవన్, నరేష్ మైసోళ్ళ హరీష్, మాటూరి ప్రభాస్, దుర్గా చారి, మాటూరి యశ్వంత్, ఆవనగంటి కార్తీక్, సోకం శివ, శిష్ఠి కౌశిక్, సిద్దు, భువనగిరి శీను తదితరులు పాల్గొన్నారు.



**కోదాడ :** కోదాడ పట్టణంలోని నయానగర్ మదర్ తెరిసా స్కూల్ సమీపాన దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. రెండవ రోజు శుక్రవారం అమ్మవారు భక్తులకు గాయత్రీ దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు, భక్తులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారి వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. కక్కిరేణి లచ్చయ్య, రాజేశ్వరి కక్కిరేణి నరేష్, అశ్విని, దేవాన్ష్ దంపతులు పీటల మీద కూర్చొని అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం భక్తులకు అన్నదానం తీర్థ,ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నయా నగర్ దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** మాల్ వెంకటేశ్వరనగర్‌లోని శ్రీ గాయత్రి పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత రెండవ రోజు ధనలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి పీఠం వ్యవస్థాపకులు సాయిబాబా శాస్త్రి వారి కుటుంబ సభ్యులు భక్తులు తదితరులు ఉన్నారు. ప్రతిరోజు చండీ హెూమము, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా చింతపల్లి మండల కేంద్రంతో పాటు వెంకటంపేట చింతపల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయం కురుమ పెల్లి కురుమేడు గొడకొండ్ల యూత్ అసోసియేషన్, గోడకొండ్ల రచ్చబండ దగ్గర, మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వేద బ్రాహ్మణులు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, బండారు సీతారాములు దంపతులు, వాస అంజయ్య దంపతులు, మంచికంటి శంకర్ దంపతులు, ఊరే పద్మ ఈశ్వరయ్య దంపతులు, బండారు నరసింహ దంపతులు, కొండూరు పద్మ సుధాకర్ దంపతులు, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హెూమ కార్యక్రమం పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు నూతన వస్త్రాలు ఇచ్చారు. దంపతులను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.



**మర్రిగూడ :** మండల కేంద్రంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహి



స్తున్నారు. శుక్రవారం మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమా చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎల్వీ శర్మ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా జరుగుతున్నాయి. పూజా కార్యక్రమ అనంతరం మాస నిలిమా చంద్రశేఖర్ దంపతులు భక్తులకు తీర్ణప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి విజయ రామారావు, పిట్టల శ్రీనివాస్, మాస బాలరాజు, పానగంటి రవి, వ0పు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు పంపిణీ



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః బతుకమ్మ, దసర పండుగను పురస్కరించుకొని మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బందికి, అంగన్వాడీ టీచర్లలకు, అశావర్కర్లలకు తన సొంత నిధుల ద్వారా నూతన వస్త్రాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోళి పింగల్ రెడ్డి మాట్లాడుతూ గోళి నరేందర్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యమహా సభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,గ్రామపంచాయతీ కార్యదర్శి జకీర్, పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి, మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్, మంగ లింగేష్, బెండె ప్రవీన్, సామల వేణు, టంటం రఘు, పొట్ట పకీర, గోరుకంటి నరేష్, మహేష్, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి మోయిన్,ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవోకు వినతి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : 55 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాల వయసు మధ్య గల పూర్వ వీఆర్‌ఏలు శుక్రవారం ఆర్డిఓ పి అమరేందర్ ను కలిసి వినతి పత్రం అందచేశారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్ల రోడ్డున పడ్డట్టు, కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని వినతిలో పేర్కొన్నారు. తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటైర్మెంట్ అవుతూ రోడ్డున పడుతున్న 55 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలు వయసు మధ్య గల పూర్వ వీఆర్ఏ లు 2500 మంది స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తమ దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ వీఆర్‌ఏలు బి సాయిలు, బి.వెంకటేష్, ఊశయ్య, డి వెంకటయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికార, ప్రతిపక్ష నాయకులు హుందాతనంగా వ్యవహరించాలి

## నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు



చివ్వెంల, మేజర్‌న్యూస్ : అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు హెూం దా తనంగా వ్యవహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చివ్వెంల గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు చూస్తుంటే ఒకరిపై ఒకరు అసభ్య పదజాలం వాడడం చూస్తుంటే రాజకీయాల్లో నైతిక విలువలు రోజురోజుకు దిగజారుతున్నాయని అనడానికి కారణం గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలే నిదర్శనం అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక విధంగా అధికారంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతూ బూతులు మాట్లాడుతూ రాజకీయాలను కలుషితం చేస్తున్నారని విమర్శించారు. ఈ వ్యాఖ్యానాలు బూర్జవ రాజకీయాలకు అద్దం పడుతుందని ఆరోపించారు. హైడ్రా పేరుతో జరుగుతున్న రాజకీయాలు చూస్తుంటే ప్రజలకు మేలు జరిగేది పోయి రాజకీయ ప్రయోజనం ఆశించినట్టుగా అధికార ప్రతిపక్ష తీరు కనపడుతుందని అన్నారు. బడా బాబులు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలను ఏ పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం వదిలి వెయ్యకూడదని అదే సందర్భంలో నిరుపేదలు గుడిసెలు వేసుకున్న ఇళ్ల కు పునర్ నివాసం కల్పించిన తర్వాతనే గుడిసెలను తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలని ప్రధాన ప్రతిపక్షం ఉచ్చులో పడకూడదని అన్నారు. బిజెపి టిఆర్‌ఎస్ ప్రజల కోసం పనిచేయాలి తప్ప విమర్శలే ప్రధాన అస్త్రంగా ఉపయోగించుకోకూడదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ అయినా టిఆర్‌ఎస్ పార్టీ ఇంకా మేము అధికారంలో ఉన్నాము అనే భ్రమలో ఉన్నారని ఆ బ్రహ్మను తొలగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ స్కీములను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పిఆర్సి, షెడ్యూలు పరిశ్రమలకు ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే కనీస వేతన సవరణ జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శిగా బొప్పని సులేమాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఎం నాయకులు ఇట్ట మల్ల స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ శాఖ మహాసభలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఇట్ట మల్ల ఏసోబు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న సిపిఎం మండల కార్యదర్శి బచ్చల కూర రామ్ చరణ్, నాయకులు అమ్మయ్య, నారాయణ, నవీన్, ఏసు, లింగయ్య, వరుణ్, అన్నపూర్ణ, వనజ పాల్గొన్నారు.

# అల్లుకున్న నిర్లక్ష్యం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం నుంచి రామగిరికి వెళ్లే దారిలో విద్యుత్ వైర్లు, స్తంభాలతో ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్ పార్మర్‌తో పాటు స్తంభాలు, వైర్లను చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలు చుట్టేశాయి. కరెంటు తీగలను అల్లుకున్నాయి. నియంత్రికల పరికరాల్లో చెట్ల పొదలు పెరిగి పందిరిలా కమ్మేశాయి. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయంతోపాటు ప్రమాదాలు జరగవచ్చునని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యుత్ సరఫరా పై అప్రమత్తంగా ఉండవలసిన విద్యుత్ అధికారులు మాత్రం నిమ్మకునిరెత్తనవిధంగా వ్యవహరించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# ఈ నెల 9న నల్ల జెండాలు ప్రదర్శనను విజయవంతం చేయండి




## బకరం శ్రీనివాస్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఈనెల 9న జిల్లా కేంద్రంలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన విజయవంతం చేయండి. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే మాదిగలను మోసం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ నిలుపుదల చేయాలని శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత భారత సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఆగష్టు1న వెలువరించడం జరిగింది, తీర్పును ఇచ్చిన మరుక్షణమే నిండు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గారు వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కి మరియు రాబోయే నోటిఫికేషన్‌లో కూడా వర్గీకరణకి అనుగుణంగా ఉంటుందని, అలాగే గ్రూపు 1, 2 మెడిసిన్ సీట్ల కేటాయింపు, విశ్వ విద్యాలయాల్లో సీట్ల కేటాయింపు, ప్రయివేటు రంగంలో కూడా వర్గీకరణకి అనుగుణంగా చేస్తామని హామి ఇచ్చి ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో 11,062 ఉపాధ్యాయ నియామకాల్లో వర్గీకరణ అనుగుణంగా న్యాయమైన వాటా 1200ల ఉద్యోగాలు మాదిగలు మరియు ఉపకులాలకి రావాల్సి ఉండగా కేవలం 200 మందికే ఉద్యోగాలు రావడం, ఈ నెల 9న నియామక పత్రాలు ఇవ్వడం మాదిగలకు మరియు ఉపకులాలకి తీరని అన్యాయం చేసినట్టేనని అన్నారు. తక్షణమే నియామకాలు ఆపాలని, మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగల ఉపకూలాల ఆవేదనను తెలియజేసేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 9న జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల నుండి జరిగే నిరసన ర్యాలీలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాలతో పాటు డీఎస్సీలో వెనకబడ్డ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని, ఈనెల 15వ తారీకున హైదరాబాద్ నగర కేంద్రంలో జరిగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ఎస్సీల వర్గీకరణ లేకుండానే నియామకాలను నోటిఫికేషన్లు నిలిపివేయాలని లేకుంటే ఈ నెల 15 తర్వాత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిరంతర కార్యాచరణ రూపంలో తెలంగాణ ప్రభుత్వాన్ని మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండబెట్టడానికి కార్యాచరణ రూపొందించుకొని తెలంగాణ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఆదేపు నాగార్జున మాదిగ, మచ్చ ఏడుకొండలు, కొమిరే స్వామి, కందుల మోహన్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీను, దుబ్బ సత్యనారాయణ, సంద్ర నాగరాజు, బొజ్జ చిన్న, ఏర్పుల వెంకటయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, స్వప్న, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరిక శ్రీనివాసులు, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు హరి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు బొజ్జ దేవయ్య, తరి ఏడుకొండలు, మాసారం వెంకన్న, జలంధర్, బొజ్జ నవీన్, బకరం లింగస్వామి పరమేష్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి విహెచ్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పవర్ లూమ్‌ల కార్మికులు వేతనాలు పెంచాలి

## తుమ్మల వీరారెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని లేనియెడల ఈనెల 20 తరువాత ఏ రోజు నుండైనా నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ పవర్ లూమ్



వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ నల్గొండ పట్టణ జనరల్ బాడీ సమావేశం పద్మనగర్ మార్కండేయ గుడి దగ్గర గంజి నాగరాజు అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కనీస వేతనాల చట్టం పనిగంటలు బోనస్ ప్రమాదాల కు నష్టపరిహారం తదితర 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా పార్లమెంటులో ఆమోదించిందని ఆరోపించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమాన్యాలకు తొత్తులుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ విధానం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను 70 ఏళ్ల కృషితో పెంచుకున్న ఆస్తులను ధ్వంసం చేయడానికి బరితెగించిందని అన్నారు. మార్పు చేసిన లేబర్ కోడ్ లా వలన వేతనాల పెంపు కోసం బెరసారాలాడే హక్కు కార్మికవర్గం కోల్పోతుందని నూతనంగా యూనియన్లు ఏర్పాటు చేసుకోవడానికి కష్టతరమైన నిబంధనలు విధించి కార్మికులను కట్టు బానిసలుగా చేయాలని చూస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికుల కూలిరేట్లు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. అగ్రిమెంట్ గడవు 2024 మార్చి 31 తో ముగిసినప్పటికీ యజమానుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో పలుమార్లు నోటీసు ఇచ్చి తప్పని పరిస్థితుల్లో అక్టోబర్ 20 తర్వాత ఏ రోజు నుండైనా సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి యూనియన్ జిల్లా అధ్యక్షులు పెండెం రాములు జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం పద్మనగర్ ఇండస్ట్రియల్ చర్లపల్లి ఏరియాలో అధ్యక్షులు గంజి నాగరాజు పెండెం బుచ్చి రాములు, చిట్టిపోలు వెంకటేశం కార్యదర్శులు సూరపల్లి భద్రయ్య దేవులపల్లి గిరిబాబు, రమేష్, సైదులు, ఎస్‌కె జానీ బిక్షపతి చంద్రయ్య పాల్గొన్నారు.

# కంకణాల దశరథమ్మ మృతి చాలా బాధాకరం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి తల్లి దశరథమ్మ మృతి చెందడం బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్ అన్నారు. అనంతరం వారు గోల్లపల్లి గ్రామానికి చేరుకుని దశరథమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తదనంతరం దశరథమ్మ అంత్యక్రియలలో పాల్గొన్నారు. అదేవిధంగా కిష్టరాయనపెల్లి మాజీ సర్పంచ్ దోంతం చంద్రశేఖర్ రెడ్డి, నాంపల్లి మాజీ ఎంపీపీ. ఏడు దొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి, కంకణాల రాజు, కంకణాల విష్ణువర్ధన్ రెడ్డి, కురుమేడు మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, కేసీఆర్ రమేష్, అశోక్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, గొల్లపల్లి గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

దశరథమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా



అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం గొల్లపల్లి గ్రామంలో దశరథమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దశరథమ్మ అంతక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల .ప్రభాకర్ రెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అంబేడ్కర్ ఓపెన్ పరీక్షలలో మాస్ కాపింగ్‌ను అరికట్టాలి

## కట్టెల శివ కుమార్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నందు అధికారులు స్థానిక బాయ్స్ హై స్కూల్ దేవరకొండ రోడ్ నల్గొండ గల సెంటర్లో విద్యార్థుల దగ్గర నుండి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు ప్రభుత్వ ఉద్యోగుల పరీక్ష రాస్తే ఒక రేటు లేటుగా వస్తే పరీక్ష రాయడానికి ఒక రేటు అన్ని మేమే చూసుకుంటాం అంటే ఒక రేటు ఈ విధంగా పరీక్ష నిర్వాహకులు సిబ్బంది దూరవిద్య కోర్సు చదివే విద్యార్థుల దగ్గర నుండి అక్రమంగా అక్రమంగా డబ్బులు తీసుకొని పరీక్షలు రాయిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం మీడియా, వివిధ పాత్రికేయ సోదరులు వెళితే పరీక్ష హాల్లోకి అనుమతి లేదు అని గేటు బయట ఉండి చెప్పి పరీక్ష హాలు లోపల ఇష్టాను రాజ్యాంగ వ్యవహరిస్తున్న తీరు.

# ఫామ్ ఆయిల్ రైతుల అవగాహన సదస్సు







దేవరకొండ, మేజర్‌న్యూస్ : కొండభీమనపల్లి గ్రామ పరిధిలో ఉన్న రైతు వేదికలో ఏర్పాటు చేసిన నల్గొండ జిల్లా ఆయిల్ పామ్ రైతుల అవగాహన సదస్సు ఉద్యాన శాఖ వారి సహకారంతో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్, అనంతరం అధికారులు ఎమ్మెల్యే బాలునాయక్‌ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పామ్ ఆయిల్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అవకాశముందని అన్నారు. రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. పామ్ ఆయిల్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 25 సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు అధిక ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు పామ్ ఆయిల్ సాగు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం కూడా పామ్ ఆయిల్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. ఈ పంట దిగుబడిని మార్కెటింగ్ చేయడం కూడా ఎంతో సులభమని, ముందస్తుగానే ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు వచ్చి నిర్ణీత మద్దతు ధరకు కొనుగోలు చేసి తీసుకెళ్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించేలా చూడాలని ఉద్యాన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. త్వరలో రైతు రుణమాఫీ, రైతు భరోసా నేరుగా రైతుల ఖాతాలో జమ అవుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజి ఎంపీపీ జాని యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, నేరడు గోమ్ము ఎంపిపి బిక్కు నాయక్ ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు రైతులు, హార్టికల్చర్ అధికారులు డిహెచ్ఎస్ఓ సాయి బాబా, ఏపిడి శ్రీనివాసులు, డిజిఎం యాదగిరి, సుబ్బరెడ్డి, కిరణ్, రాజా గౌడ్ పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహ దాతకు సన్మానం



వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా శివాజీ యువ జన సంఘానికి విగ్రహ దాత వలిగొండ పట్టణ కేంద్రంలోని భాస్కర మెడికల్ షాప్ యజమాని, కాంగ్రెస్ నాయకుడు కొండూరు భాస్కర్- సుజాత దంపతులు దుర్గా మాత విగ్రహాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శిష్టి సతీష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అమ్మవారు విగ్రహాదాత కొండూరు భాస్కర్- సుజాత దంపతులను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాటూరి శివ తోట శేఖర్ మైసొల్ల ప్రవీణ్ మచ్చగిరి శివ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కూలీల కళ్ళలో ఉత్సాహం

## ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా పెరిగిన హమాలీ కూలి రేట్లు




భువనగిరి, మేజర్‌న్యూస్ : ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా సివిల్ సప్లయి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల కూలి రేట్లు పెరిగాయని ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. శుక్రవారం హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెరిగిన సందర్భంగా హమాలి కూలీల కళ్ళలో ఉత్సాహం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయి గోడౌన్ వద్ద హమాలీలు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంగా గురువారం ప్రభుత్వం ప్రకటించడంతో హమాలి కూలీలు ఆనందోత్సవాన్ని పాలుపంచుకున్నారు. సివిల్ సప్లయి భవన్ లో తెలంగాణ సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ కమీషనర్ డి. ఎస్ చౌహాన్, జీఎంపిడిఎస్ అలివేలుమంగ, మార్కెటింగ్ జిఎం భాస్కర్, ప్రొక్యూర్‌మెంట్ జిఎం నాగేష్‌రాజ్, ఫైనాన్స్ జిఎం సరితలతో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్ రాజ్ ఇతర నాయకులతో చర్చలు జరిపారు. హమాలీ కార్మిక సంఘాల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించటంతో చర్చలు సఫలం అయ్యాయని ఇమ్రాన్ తెలిపారు. సివిల్ సప్లయిస్ హమాలీలకు క్వింటాలు ఎగుమతి, దిగుమతికి హమాలీ రేట్లు రూ.26ల నుండి రూ.29లు, స్వీట్‌కు రూ.800ల నుండి 900లకు పెంచారని, దసరాకు చెల్లించే బోనస్ రూ.6500ల నుండి రూ.7,500లకు పెంచి, పండుగ సందర్భంగా ఇచ్చే 2 జతల యూనిఫాం, కుట్టుకూలి రూ.1300ల నుండి రూ.1600లకు పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించిందని ఇమ్రాన్ తెలిపారు. అనంతరం హమాలీలు మిటాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, నాయకులు పాపగళ్ల శంకరయ్య, గౌరవంతుల శ్రీనివాస్, పురుగుల రవి, వల్దస్ నర్సింహా, పిన్నం జగన్, బొజ్జ గణేష్, కిష్టయ్య, ఇటుకల వెంకటేష్, స్వామి, నర్సింహా, కృష్ణ, మైసయ్య, మల్లేష్, స్వామి, మంగ చంద్రయ్య, నరేష్, కరుణాకర్, వంశీ, స్వీపర్లు శోభ, శారద పాల్గొన్నారు.

### వరంగల్ డిక్లరేషన్‌లో

# రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

## రైతులకు బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ చేసి, రైతు పండించిన పంటలకు 500 బోనస్ ఇవ్వాలి



భువనగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్ డెకరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలను నెర వేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, రైతులకు బేసరత్తుగా రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేసి, వచ్చే వానకాలం పంటలకు రైతులకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని,బిజెపి శాసనసభ పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో సొసైటీ బ్యాంకు ముందు భారతీయ కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఒకరోజు శాంతియుత రైతు దీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ చందుపట్ల సొసైటీలో 8 గ్రామాల సంబంధించిన 2900 మంది లోన్లు తీసుకోగా 838 రైతులకు మాత్రమే మాఫీ చేశారని113 మంది రైతులకు మాఫీ వచ్చినప్పటికీ రైతుల ఖాతాల్లో ఇంతవరకు జమ చేయలేదని,ఈ విషయమై బ్యాంకు అధికారులను నిలదీయగా సర్వర్ డౌన్ అని కుంటి సాకులు చెబుతున్నారని, సొసైటీ మొత్తానికి 25% రుణమాఫీ చేసి 100% చేశామని ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జిల్లా పరిధిలోని రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని గత మూడు నెలలుగా పాల బిల్లులు చెల్లించకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా లీటర్‌కు ఐదు రూపాయల బోనస్ తోపాటు బకాయి పడ్డ పాల బిల్లులు వెంటనే చెల్లించాలని, వానాకాలం పంటలు కోతలకు సిద్ధంగా ఉన్న కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులు పండించిన ప్రతి పంటకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్వింటాలుకు 500 బోనస్ చెల్లించాలని అన్నారు. చందుపట్ల సొసైటీలో జరుగుతున్న అవినీతి అక్రమాల పై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి న్యాయ విచారణ జరిపించి రైతులకు న్యాయం చేయాలని, దేవుళ్ళపై ప్రమాణాలు చేసి రైతులకు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అనేక కొరివిలు పెడుతున్నారని ప్రజలు గమనించి వచ్చే ఎన్నికల్లో కరువు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు.రైతులకు న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉండి రైతుల పక్షాన పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శులు గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, వేముల అశోక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, సురేష్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

దామరచర్ల, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా అడవిదేవులపల్లి మండలం దామచర్ల మండలం వేమనపల్లి మండలం మాడుగుల



పల్లి మండలం మిర్యాలగూడ మండలం మొత్తం కలిపి 207 కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదల శ్రీనివాస్ తలకొప్పుల సైదులు, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ఎమ్మార్వో అధికారులు పాల్గొన్నారు.

# మాన్విత ప్లానర్స్ కార్యాలయం ప్రారంభం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల పట్టణంలోని మున్సిపాలిటీ బజార్ లో శుక్రవారం నూతనంగా మాన్విత ప్లానర్స్ కార్యాలయంను మున్సిపల్ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ప్లానర్స్ సేవలను సద్వినిగం చేసుకోవాలని కోరారు. అనంతరం మాన్విత ప్లానర్స్ యజమానురాలు సట్టు కావ్య ఛైర్మన్, కమిషనర్‌కు ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, రావుల సైదులు, మాన్విత ప్లానర్స్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రసన్న రత్నాకర్ బాబురావు వర్ధంతి వేడుకలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వేమవరం ప్రసన్న రత్నాకర్ బాబురావు 21వ వర్ధంతి సందర్భంగా మండలంలోని జనంపల్లి గ్రామంలో వారి యొక్క కుమారుడు మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు సంగిశెట్టి సుదర్శన్, పోషబోయిన మల్లేశం, రేఖ యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నక్క యాదయ్య, నాయకులు బండ రంగారెడ్డి, చలమల్ల లింగారెడ్డి, పబ్బు వెంకటేశం, వంగాల యాదయ్య, వంగాల ఉపేందర్, రేఖ సైదులు, నల్ల సైదులు, కన్నెబోయిన రవి, బైరు హరికృష్ణ, ఆగు శ్రీశైలం, వంగాల శంకర్, సంగిశెట్టి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత నోముల శంకర్‌కు సన్మానం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడు రామన్నపేట ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ కు వలిగొండ మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి గుర్తింపు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా అభివృద్ధికి నోచుకోని యాదగిరిగుట్ట

**రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం కానీ పట్టణంలో అభివృద్ధి శూన్యం**

**భూములు, ఇండ్లు కోల్పోయిన వారికి ఇప్పటికీ అందని పరిహారం**

**ఋణమాఫీపై మంత్రులది తలో మాట**

**రాష్ట్రంలో ప్రజా పాలన కాదు ప్రజా వ్యతిరేఖ పాలన**

**బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా భక్తుల పూజలు అందుకుంటున్న యాదగిరిగుట్టలో కొండపైన మాత్రమే అభివృద్ధి ఆగిపోయిందని, పట్టణంలో కనీసం రోడ్లు కూడా సరిగా లేవని బిజెపి శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన యాదగిరిగుట్ట మండలం మైలారుగూడెంలో బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డితో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలోని రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని, యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇండ్లు, భూములు కోల్పోయిన వారికి కొందరికి ఇప్పటికీ పరిహారం అందలేదని, కొండ కింద భక్తుల కోసం అనేక అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని అన్నారు. ఈ విషయాలన్నింటిపై ముఖ్యమంత్రికి లేఖ రాయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో సగం మంది రైతులకు ఋణమాఫీ జరగలేదని, ఋణమాఫీ తప్పించుకోవడం కోసం ఏ చిన్న అవకాశం దొరికినా ప్రభుత్వం రైతులను మోసం చేయడానికి చూస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే సాంకేతిక సమస్య అనే సాకుతో కాలయాపన చేస్తుందన్నారు. రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వాలు మనగడ సాగించలేదని, అది గుర్తుంచుకోవాలని అన్నారు. రైతులకు సంవత్సరానికి 15000 రూపాయల రైతుబంధు, ఋణమాఫీ, కౌలు రైతులకు కూడా రైతు భరోసా, వరికి బోనస్ లాంటి అనేక హామీలిచ్చి వారి ఓట్లతో గద్దెనెక్కి రైతులనే మోసగించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా అసలు 31 వేల కోట్ల ఋణమాఫీ ఎలా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఋణమాఫీపై పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చనందుకు రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా గురించి మాట్లాడుతూ హైడ్రా అనేది దుర్మార్గమైన చర్య అని, కోట్ల రూపాయలను దండుకునే కృత్రిమ ప్రాజెక్టు అన్నారు. మేనిఫెస్టోలో లేని అంశాలను అంత వేగంగా చేస్తున్నారు కానీ ఇచ్చిన హామీలను మాత్రం తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. హైడ్రా పైన ఇంతవరకూ అఖిలపక్ష సమావేశం గానీ, అసెంబ్లీలో చర్చ గానీ లేకుండానే పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గమని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, అదేవిధంగా మోదీ వల్ల భారత్ ప్రపంచంలో విశ్వ గురుగా తయారైందని అన్నారు. కావున విద్యావంతులు, మేధావులు, రైతులు, ఉద్యోగులు అందరూ కూడా 8800000 2024 నెంబర్ కు మిస్ట్ కాల్ ద్వారా పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, ప్రభాకర్, బోనగిరి శ్యామ్, నరేష్, రాజిరెడ్డి, లెంకలపల్లి శ్రీను, సురేష్, నవీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కల్గిఉండాలి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మహిళలు చట్టాలపై అవగాహన కల్గిఉండాలని, జిల్లా మహిళా సాధికారత జనరల్ స్పెషలిస్ట్ భార్గవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగాన్ వాడీ 2లో చట్టాలపై గర్భిణీ స్త్రీలకు, ఆమె తల్లులకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ 1098,181, 14567, 2012,2005, వివారించి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగాన్ వాడీ టిచర్ మణేమ్మ, గర్భిణీ స్త్రీలు, తల్లులు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖ వ్యాఖ్యాన్ని ఖండించిన కన్నెబోయిన

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి కేటిఆర్ ప్రై, మంత్రి కొండా సురేఖ అసత్య ప్రచారాలు చేస్తూ సాటి మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేయటం సరి కాదని, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం యాదవ్ అన్నారు. కొండా సురేఖకు మహిళల పట్ల ఎటువంటి గౌరవం లేకుండా తను ఒక మహిళను అని మర్చిపోయి నోటికి వచ్చినట్టుగా మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని, తప్పుడు వ్యాక్యలను ఖండిస్తు, మంత్రి కొండ సురేఖ బహిరంగంగా మాజీ మంత్రి కేటీఆర్ క్షమాపన చెప్పాలని,కన్నెబోయిన బలరాం యాదవ్ డిమాండ్ చేశారు.

## బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్రు ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

## ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు. బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు.